నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement

07.
30 ఏప్రిల్ 2025
పేజీలు 8

**రోహన్ బోపన్న**

45 ఏండ్ల వయసులో టెన్నిస్ మ్యాచ్ గెలిచిన పెద్ద వయస్కుడిగా రోహన్ బోపన్న రికార్డు సృష్టించాడు. పారిస్‌లో మాంటె-కార్లో మాస్టర్స్‌లో భాగంగా ఏప్రిల్ 6న నిర్వహించిన పురుషుల డబుల్స్ తొలి రౌండ్ మ్యాచ్‌లో బోపన్న-బెన్ షెల్టన్ (అమెరికా) జంట గెలిచి రెండో రౌండ్‌కు దూసుకెళ్లింది. దీంతో బోపన్న ఏటీపీ మాస్టర్స్ 1000 ఈవెంట్ చరిత్రలో సింగిల్స్ లేదా డబుల్స్ మ్యాచ్ గెలిచిన పెద్ద వయస్కుడి (45 ఏండ్ల నెల రోజులు)గా రికార్డు సృష్టించారు.

# అగ్గిపెట్టెను పై నుంచి చూస్తే ఏ ఆకారం కనిపిస్తుంది?

**1.** **1) సంఖ్యలోని ఒక అంకె విలువ దాని స్థానంపై ఆధారపడి వుండే విలువను స్థాన విలువ అంటాం?**
**2) 238 లో 3 యొక్క స్థాన విలువ 30**
A) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
C) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
D) ఎ సత్యం బి అసత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ

**2.** **ఒక సంఖ్యలోని ఏ అంకె యొక్క స్థాన మరియు సహజ విలువలు ప్రతిస్థానంలో సమానంగా వుంటుంది.**
A) 0 B) సంకలన తత్సమాంశం
C) -1 మరియు 1 ల మధ్య వుండే పూర్ణ సంఖ్య
D) పైవన్నీ

**3.** **3870 యొక్క విస్తరణ రూపం?**
A) 3000 + 80 + 7 B) 3000 + 800 + 7
C) 3000 + 800 + 70 D) 300 + 80 + 7

**4.** **2, 6, 8 మరియు 4 అంకెలను ఉపయోగించి వీలైనన్ని 4 - అంకెల సంఖ్యలు ఎన్ని?**
A) 24 B) 12 C) 8 D) 4

**5.** **1) ఆరోహణ క్రమం : 567; 3207; 4356; 9075**
**2) చిన్న సంఖ్య నుండి పెద్ద సంఖ్య క్రమంలో ఉంటే ఆ క్రమాన్ని ఆరోహణ క్రమం అంటాం.**
A) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
C) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
D) ఎ సత్యం బి అసత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ

**6.** **2768 అనే సంఖ్యలో 7 యొక్క స్థాన విలువ మరియు సహజ విలువల బేధంలోని అంకెల మొత్తం?**
A) 693 B) 707 C) 18 D) 9

**7.** **1, 1, 9 మరియు 9 అనే అంకెలను ఉపయోగించి ఎన్ని విభిన్న మయిన 4 అంకెలు గల సంఖ్యలను రాయవచ్చు?**
A) 24 B) 12 C) 8 D) 6

**8.** **3, 7, 5, 9 అను అంకెలను ఉపయోగించి రాసిన అతి పెద్ద సంఖ్య మరియు అతి చిన్న సంఖ్యల భేదం?**
A) కాప్రేకర్ స్థిరాంకం B) రామానుజన్ సంఖ్య
C) 6174 D) A మరియు C

**9.** **45 కి 50 సంఖ్యల తర్వాత వచ్చు సంఖ్య?**
A) 94 B) 95 C) 96 D) 97

**10.** **ఒక టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు మొదటి రోజు 216 పరుగులు చేసింది. రెండవ రోజు మొదటి రోజు కన్నా 172 పరుగులు ఎక్కువ చేసింది. అయిన రెండు రోజులలో చేసిన పరుగుల మొత్తంలోని పదుల స్థానంలోని అంకె?**
A) 0 B) 1 C) 4 D) 6

**11.** **మూడంకెల అతి పెద్ద సంఖ్య, రెండంకెల అతిపెద్ద సంఖ్యల మొత్తం యొక్క అంకమూలం?**
A) 1098 B) 18 C) 9 D) 8

**12.** **మూడంకెల అతిపెద్ద సంఖ్య, మూడంకెల అతి చిన్న సంఖ్యల మొత్తం?**
A) 1099 B) 1100 యొక్క పూర్వ సంఖ్య
C) 1000 + 90 + 9 D) అన్నీ

**13.** **ఒక చెట్టుపై 247 పక్షులు కూర్చున్నాయి. వాటిలో 42 ఎగిరి పోయాయి. ఇప్పుడు చెట్టుపై మిగిలి వున్న పక్షులను సూచించు సంఖ్యలోని వందల స్థాన విలువకు మరియు ఒకట్ల స్థాన విలువల భేదం?**
A) 205 B) 195 C) 190 D) 3

**14.** **మొత్తం 679 రావటానికి 425 కు కలుపవలసిన సంఖ్యలోని పదుల స్థానంలోని అంకె?**
A) 254 B) 50 C) 5 D) 4

**15.** **క్రిందివాటిలో సత్యమైనది?**
1) ఒక పాఠశాలలో 432 మంది విద్యార్థులు ఉన్నారు. వారిలో 245 మంది బాలికలు వుంటే బాలుర సంఖ్యలోని వందల స్థానంలో వుండే అంకె '1'.
2) వహీదా వయస్సు 44 సం. కుమార్తె కరీమా వయస్సు ఆమె వయస్సు కన్నా 21 సం. తక్కువ అయిన కరీమా వయస్సు 9వ ప్రధాన సంఖ్య
3) 375 కు దగ్గరగా వున్న 100 = 400
A) 1 B) 2 C) 1, 2 D) 1, 2, 3

**16.** **రెండు 13 అంకెల సంఖ్యలను గుణించి 28 సెకనులలో సమాధానం చెప్పినది?**
A) రామానుజన్ B) కాప్రేకర్
C) శకుంతలా దేవి D) పి.సి.మహలనోబిస్

**17.** **ఎ) గుణ్యం x గుణకం = లబ్దం**
**బి) 16 x 3 = 48 లో గుణకం = 3**
A) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
C) ఎ సత్యం, బి అసత్యం D) ఎ అసత్యం, బి సత్యం

**18.** **ఈ క్రిందివాటిలో సత్యమైనవి.**
**ఎ) పునరావృత సంకలనంను గుణకారం అంటాం.**
**బి) ఒక ప్యాకెట్‌లో 17 కొవ్వొత్తులు ఉన్నాయి. అలాంటి 4 ప్యాకెట్లలో వుండే కొవ్వొత్తుల సంఖ్య యొక్క అంకమూలం 5**
A) ఎ B) బి C) ఎ, బి D) ఏదీకాదు

**19.** **18 x 13 యొక్క సాధనలోని సోపానాలను సరైన క్రమంలో అమర్చుము?**
1) 234 2) (10 + 8) x (10 + 3)
3) 100 + 80 + 30 + 24
4) 10 x 10 + 10 x 8 + 3 x 10 + 3 x 8
A) 1, 2, 3, 4 B) 2, 3, 4, 1
C) 2, 4, 1, 3 D) 2, 4, 3, 1

**20.** **ఒక గ్రంథాలయంలో ఒక కప్‌బోర్డు నందు 63 పుస్తకాల చొప్పున 48 కప్ బోర్డులలో వుండే మొత్తం పుస్తకాల సంఖ్య?**
A) 3024 B) 2024 C) 1024 D) 726

**21.** **ఎ) ఏదైనా ఒక సంఖ్యను 100 చే గుణించినప్పుడు దాని ఫలితం ఆ సంఖ్య పక్కన రెండు సున్నాలు చేర్చుట ద్వారా వస్తుంది.**
**బి) 42 x 19 యొక్క పదుల స్థానంలో 9 అనే అంకె వుంది**
**సి) ఒక నెక్లెస్‌లో 36 పూసలు వున్నాయి. 13 నెక్లెస్‌లలో 468 పూసలు ఉన్నవి.**
వీటిలో సత్యమైనవి.
A) ఎ, బి B) బి, సి C) ఎ, సి D) ఎ, బి, సి

**22.** **1) పునరావృత తీసివేతను భాగహారం అంటాం**
**2) 6 x 2 = 12 యొక్క భాగహార రూపం 12 ÷ 2 = 6**
**3) ఏదైన సంఖ్యను 1 చే భాగిస్తే అదే సంఖ్య భాగఫలంగా వస్తుంది**
**4) ఏదైన సంఖ్యను అదే సంఖ్యచే భాగిస్తే అదే సంఖ్య భాగఫలంగా వస్తుంది**
వీటిలో సత్యమైనవి.
A) 1, 2, 3, 4 B) 1, 2, 3
C) 1, 3, 4 D) 2, 3, 4

**23.** **24 ÷ 4 = 6 కు నిత్య జీవితంలోని ఒక సంబంధంను గుర్తించుము.**
A) 24 పండ్లను 6 మందికి సమానంగా పంచిన ఒక్కొక్కరికి 4 వస్తాయి
B) 24 పండ్లను 4 గురికి సమానంగా పంచిన ఒక్కొక్కరికి 6 వస్తాయి
C) 4 పండ్లను 24 మందికి పంచగా ఒక్కొక్కరికి 6 వస్తాయి
D) ఏదీకాదు

**24.** **హరీష్ వద్ద 98 మొక్కలు వున్నాయి. అతను 6 పాఠశాలలకు సమానంగా పంపిణీ చేయాలనుకుంటున్నాడు. ప్రతి పాఠశాలకు ఎన్ని మొక్కలు లభిస్తాయి. దానిని కనుగొనుటకు ఉపయోగించ వలసిన పరిక్రియ?**
A) సంకలనం B) గుణకారం C) భాగహారం D) అన్నీ

**25.** **ఒక పాఠశాలలో 65 మంది విద్యార్థులు ఉన్నారు. ఉపాధ్యాయుడు వారిని 8 వరుసలలో నిలబెట్టాడు. అయిన మిగిలి పోయిన విద్యార్థుల సంఖ్య**
A) 0 B) 1 C) 8 D) 64

**26.** **ఒక పాఠశాలలో 695 మంది విద్యార్థులు ఉన్నారు. ఒక బెంచిలో 5 గురు విద్యార్థులు కూర్చోగలిగితే ఎన్ని బెంచీలు అవసరం?**
A) 139 B) 138 C) 137 D) 135

**27.** **ఎ) 648 అనేది సరిసంఖ్య**
**బి) 2 చే నిశ్శేషంగా భాగించబడే సంఖ్యను సరిసంఖ్య అంటాం.**
A) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
C) ఎ అసత్యం బి సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
D) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ

**28.** **860 నుండి 900 వరకు గల ఎన్ని బేసి సంఖ్యలు వుంటాయి?**
A) 40 B) 21 C) 20 D) 19

**29.** **రెండు సంఖ్యల లబ్ధం 168 వాటిలో ఒకటి 4 అయితే రెండవ సంఖ్య?**
A) 168 B) 42 C) 7 యొక్క 6వ గుణిజం
D) B మరియు C


**30.** **సగంలో సగాన్ని ..... తో సూచిస్తాం.**
A) $\frac{1}{2}$ B) $\frac{1}{4}$ C) $\frac{1}{8}$ D) $\frac{1}{16}$

**31.** **అగ్గిపెట్టెను పై నుంచి చూసిన ఏ ఆకారం కనిపిస్తుంది?**
A) వృత్తం B) చతురస్రం
C) దీర్ఘ చతురస్రం D) త్రిభుజం

**32.** **క్రిందివాటిలో సరైనవి?**
1) పుస్తకం సమతల ఆకారం కలిగి ఉంటుంది
2) బంతి వక్రతల ఆకారం కలిగి ఉంటుంది
3) రెండు ముఖాలు కలిసే చోటు అంచు
4) రెండు అంచులు కలిసే చోటు శీర్షం
A) 1, 2, 3, 4 B) 1, 2, 3
C) 2, 3, 4 D) 1, 3, 4

**33.** **జోకరు టోపి యొక్క నీడ ఆకారం?**
A) చతురస్రం B) దీర్ఘ చతురస్రం
C) వృత్తం D) త్రిభుజం

**34.** **క్రింది వాటిలో ఏ వస్తువు యొక్క నీడ దీర్ఘచతురస్రాకారంలో ఉంటుంది?**



A) గ్లాసు B) బంతి C) పుస్తకం D) అన్నీ

**35.**  **ను రెండు సమభాగాలుగా విభజించే రేఖలు ఎన్ని.**
A) 0 B) 1 C) 2 D) 4

**36.** **పొడవును కొలవడానికి ప్రామాణిక కొలత**
A) కిలో మీటరు B) మీటరు
C) సెంటీ మీటరు D) మిల్లీ మీటరు

**37.** **క్రిందివాటిలో సత్యమైనవి?**
**1) పెద్ద పొడవులను కొలవడానికి మనం మీటరు స్కేలు గాని టేపు గాని ఉపయోగిస్తాం**
**2) అడుగు = 12 అంగుళాలు**
**3) ద్రవాల పరిమాణాన్ని కొలవడానికి ఉపయోగించే ప్రామాణిక కొలత లీటరు**
A) 1,2,3 B) 1, 2 C) 2, 3 D) 1, 3

**38.** **క్రిందివాటిలో సత్యమైనవి?**
**1) 784 సంఖ్యలో 8 యొక్క స్థాన విలువ 81 కి పూర్వసంఖ్య**
**2) 3000 + 400 + 20 + 5 అను సంఖ్యలోని అంకెల మొత్తం 14**
**3) 562 కు దగ్గరి వంద 60 యొక్క 10వ గుణిజం**
A) 1,2,3 B) 1,2 C) 2,3 D) 1,3

**39.** **653 నుంచి ఎంత తీసివేసిన 268 వస్తుంది?**
A) 921 B) 653 C) 385 D) 285

**40.** **రెండు సంఖ్యల మొత్తం 453. వాటిలో ఒక సంఖ్య 285 అయిన రెండవ సంఖ్యలోని అంకెల మొత్తం యొక్క ఉత్తర సంఖ్య**
A) 169 B) 168 C) 16 D) 15

**41.** **ఒక సంఖ్య మరియు 5 ల లబ్ధం '0' అయిన ఆ సంఖ్య**
A) 0 B) మొదటి పూర్ణాంకం
C) సంకలన విలోమాన్ని కలిగిన పూర్ణాంకం D) అన్నీ

**42.** **క్రిందివాటిలో సరైనవి?**
**1) త్రిభుజానికి గల అంచుల సంఖ్య 3**
**2) చతురస్రం యొక్క శీర్షాల సంఖ్య 4**
**3) వృత్తం యొక్క శీర్షాల సంఖ్య 1**
**4) 8 ను సూచించే గణన చిహ్నాలు** 卌 |||
A) 1,2,3,4 B) 1,2,3 C) 2,3,4 D) 1,2,4

**43.** **సమ భాగాలుగా విభజించిన పటం**
A)  B)  C)  D) ఏదీకాదు

**44.** **సంఖ్యలోని సహజ మరియు స్థాన విలువలు ఒకే రకంగా వుండే స్థానం**
A) ఒకట్లు B) పదులు C) వందలు D) ఏదీకాదు

**45.** **9, 0, 5, 2, 3 అను అంకెలలో ఏర్పరచగల 5 అంకెలు గల సంఖ్యలు ఎన్ని?**
A) 120 B) 96 C) 84 D) 72

**46.** **ఎ) ఒక సంఖ్యకు తరువాత సంఖ్య రాయటానికి ఇవ్వబడిన సంఖ్యకు 1 కలపాలి**
**బి) 25630 యొక్క తరువాత సంఖ్య 25629**
A) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
C) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
D) ఎ సత్యం బి అసత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ

**47.** **నిత్య జీవితంలో క్రింది ఏ సందర్భాలలో సంఖ్యలను వినియోగిస్తాం.**
A) మార్కెట్‌లో కూరగాయలు, పండ్లు బరువు లెక్కించుటకు
B) మన ఇంటికి కావలసిన ఆహార పదార్థాలు మరియు ఇతర ఖర్చులను లెక్కించుటకు
C) స్నేహితునికి ఫోన్ చేయాలంటే చరవాణిలో అంకెలను ఉపయోగించుటకు D) పైవన్నీ

**48.** **భారతదేశం యొక్క భూ సరిహద్దు పొడవు?**
A) 15200 కిలో మీటర్లు B) 15200 మీటర్లు
C) 152000 కిలో మీటర్లు D) 152000 మీటర్లు

**49.** **ఒక ప్రదర్శన శాలను నాలుగు రోజులలో వరుసగా 1826; 1493; 1630 మరియు 1863 మంది సందర్శించారు. ఈ సంఖ్యలను ఆరోహణ క్రమంలో రాయగా మధ్యలో వుండే సంఖ్యల మొత్తం?**
A) 1630 B) 1826 C) 3456 D) ఏదీకాదు

**50.** **ఒక నాలుగు అంకెల సంఖ్య యొక్క పదుల స్థానంలోని అంకె ఒకట్ల స్థానంలోని అంకెకు రెట్టింపు. వందల స్థానంలోని అంకె పదుల స్థానంలోని అంకెకు రెట్టింపు. వేల స్థానంలోని అంకె వందల స్థానంలోని అంకెకు రెట్టింపు అయిన అటువంటి సంఖ్యలు ఎన్ని?**
A) 0 B) 1 C) 2 D) 3

**51.** **ఎ) ఎడమ నుంచి కుడికి మరియు కుడి నుంచి ఎడమకి చదివిన ఒకే విధంగా వుంటే ఆ సంఖ్యలను ద్విముఖ సంఖ్యలు అంటాం.**
**బి) 1237321 ఒక ద్విముఖ సంఖ్య**
A) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
C) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
D) ఎ సత్యం బి అసత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ

**52.** **సంకలనాన్ని ఈ క్రింది ఏ ఏ పద్ధతులలో చేయవచ్చు?**
A) అంచనా వేయడం B) విస్తరణ రూపంలో సంకలనం
C) మనో సంకలనం D) అన్నీ

**53.** **9467 - 4235 = 5232 ఇక్కడ వియోగకం?**
A) 9467 B) 4235 C) 5232 D) ఏదీకాదు

**54.** **ఎ) భేదం + వియోగకం = వియోగం**
**బి) వియోగం - భేదం = వియోగకం**
A) ఎ B) బి C) ఎ, బి D) ఏదీకాదు

**55.** **రామనాయుడు తన ఇటుకల బట్టీలో 8450 ఇటుకలను తయారు చేసెను. కొన్ని ఇటుకలను అమ్మిన తరువాత 4852 ఇటుకలు మిగిలినవి. అయితే అతను అమ్మిన ఇటుకలు కనుగొనుటకు ఉప యోగించవలసిన పరిక్రియ**
A) సంకలనం B) వ్యవకలనం C) భాగహారం D) గుణకారం

**56.** **1) సంకలన వాక్యం నుంచి వ్యవకలన వాక్యాలు రాయగలం**
**2) మౌఖికంగా తీసివేయుటకు తీసివేయాల్సిన సంఖ్యను పదులు, ఒకట్లుగా విడగొట్టాలి**
**3) 480 - 320 = 160 యొక్క సంకలన వాక్యం**
**480 = 160 + 320**
వీటిలో సత్యమైనవి.
A) ఎ, బి B) ఎ, సి C) బి, సి D) ఎ, బి, సి

**57.** **ఒక పాఠశాలలో పిల్లలు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.8562 ను సేకరించగా, పాఠశాల సిబ్బంది పిల్లల కంటే రూ.2892 తక్కువ సొమ్మును సేకరించారు. అయితే మొత్తం సేకరించిన సొమ్ము?**
A) 14232 B) 8562 + 8562 - 2892
C) 2 x 8562 - 2892 D) అన్నీ

**58.** **దత్తాత్రేయ రామచంద్ర కాప్రేకర్ ఏ సంఖ్యలను కనుగొన్నారు?**
A) హర్షద్ B) సెల్ఫ్ C) డెమ్లో D) పైవన్నీ

**59.** **ఎ) ఒక వస్తువు కొన్నవెల కంటే అమ్మిన వెల ఎక్కువ అయితే లాభం వస్తుంది.**
**బి) కీర్తి ఒక చరవాణిని రూ.8550 లకు కొని దానిని రూ.8800 కు అమ్మిన లాభం వస్తుంది.**
A) ఎ, బి లు సత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
B) ఎ, బి లు సత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ
C) ఎ సత్యం బి అసత్యం, ఎ అనేది బి కు సరైన వివరణ
D) ఎ సత్యం బి అసత్యం, బి అనేది ఎ కు సరైన వివరణ

**60.** **ఎ) రెండు సంఖ్యలను గుణించునపుడు, వాటి క్రమం మారినా లబ్ధం మారదు?**
**బి) 12 x 100 = 100 x 12**
**సి) స్థాల కృత్యముతో గుణకారం చేయవచ్చును.**
వీటిలో సత్యమైనవి.
A) ఎ,బి,సి B) ఎ,బి C) బి,సి D) ఎ,సి

**61.** **క్రిందివాటిలో సరైనవి.**
**ఎ) ఒక సంఖ్యతో 1, 2, 3 .... లను గుణిస్తే వచ్చే ఫలితాలు ఆ సంఖ్య యొక్క గుణిజాలు అగును.**
**బి) ప్రతి సంఖ్య '1' యొక్క గుణిజం అవుతుంది**
**సి) ఒక సంఖ్యకు పరిమితమైన గుణిజాలుంటాయి**
**డి ప్రతి సంఖ్యకు అదే సంఖ్య ఒక గుణిజం అగును**
A) ఎ,బి,సి,డి B) ఎ,బి,సి C) ఎ,బి,డి D) బి,సి,డి

**62.** **120 అప్పడాలను ఒక్కొక్క ప్యాకెట్‌లో సమానంగా వుంచిన కనిష్టంగా ఎన్ని ప్యాకెట్‌లు తయారు చేయవచ్చు. గరిష్టంగా ఒక్కో ప్యాకెట్‌లో 10 అప్పడాలు వుండాలి.**
A) 12 B) 10 C) 8 D) 6

బీవీ రమణ
డైరెక్టర్, ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

